

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 21 జూలై 2025 పేజీలు : 04




పత్తి పంట గురించి మహిళ రైతు దగ్గర సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత.

## పత్తి పంటను పరిశీలించిన మంత్రి సవిత

### హర్షం వ్యక్తం చేసిన మహిళ రైతు బెస్త గోవిందమ్మ

**రొద్దం. జులై 20 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని దందేపల్లి గ్రామానికి చెందిన రైతు బెస్త గోవిందమ్మ పత్తి పంటను బిసి సంక్షేమ శాఖమంత్రి సవిత పరిశీలించడం జరిగింది.

మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన మంత్రి సవిత దందేపల్లి గ్రామం వద్ద మహిళా రైతు బెస్త గోవిందమ్మ పత్తి తెంపుతుండడం చూసి అక్కడికి వెళ్లి రైతులు ఎక్కడినుండి విత్తనాలు తెస్తారు ఒక ఎకరానికి ఎంత పెట్టుబడి వస్తుంది ఎన్ని క్వింటాల పత్తి దిగుబడి వస్తుందని ఇప్పుడు మార్కెట్లో ఎంత ధర ఉంది అని ఆరా తీయడం జరిగింది మంత్రి పొలంలోకి వచ్చి రైతు సమస్యలపై విషయాలు తెలుసుకోవడంతో ఆ రైతు హర్షం వ్యక్తం చేసింది ఈ కార్యక్రమంలో నరహరి టైలర్ ఆంజనేయులు నరసింహులు వీరాంజనేయులు పవన్ కుమార్ తిరుపాల్ నాయుడు వసుంధర రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో అక్రమాలు?

**- హాస్టల్స్‌లో మధ్యాహ్న భోజనం పెట్టాలని ప్రభుత్వ నిబంధన - జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు**

**- అయినా కూడా డైట్ బిల్లులు మంజూరు - తెలిసిన పట్టించుకోని ఉన్నతాధికారులు**



కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోజనం పెట్టించుకుంటున్న విద్యార్థినులు

**అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త**

ప్రభుత్వ హాస్టల్స్ లో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం లేదు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లోని విద్యార్థులు మధ్యాహ్నం జూనియర్ కళాశాలల్లో భోజనం తింటున్నారు. హాస్టల్స్లో మధ్యాహ్నం భోజనం తినకపోయినప్పటికీ డైట్ బిల్లులు పెడుతూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ విషయం సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ , బీసీ హాస్టల్స్ లో వేలాది మంది విద్యార్థులు ఇంటర్మీడి యట్ నుండి పీజీ వరకు వసతి పొందుతూ చదువుకుంటున్నారు. పోస్ట్ మెట్రిక్ (కళాశాల) హాస్టల్స్ లో వసతి పొందుతున్న ఒక్కో విద్యార్థికి ప్రతినెల డైట్ చార్జెస్ రూ.1600 లను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ డైట్ చార్జీలతో విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం మెనూ ప్రకారంగా పెట్టాల్సి ఉంది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మధ్యాహ్న భోజనం పెట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది జనవరి 4 నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అప్పటినుండి జూనియర్ కళాశాలలోనే ఇంటర్మీడియట్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నారు. పోస్ట్ మెట్రిక్ (కళాశాల) లో మధ్యాహ్న భోజనం తినడం లేదు. కానీ వార్డెన్లు ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్నం కూడా హాస్టల్లో భోజనం తింటున్నట్లు డైట్ బిల్లులు తయారుచేసి సంబంధిత అధికారులకు పంపిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా ఆ బిల్లులను పరిశీలించకుండా బిల్లులు మంజూరు కోసము ఆమోదం తెలుపుతూ ప్రభుత్వానికి పంపిస్తున్నారు. ఇలా జనవరి నెల నుండి జూన్ నెల వరకు బిల్లులు పంపించి డ్రా చేయడం జరుగుతుంది. ఈ అక్రమాలు ఒక అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో జరుగుతున్నాయి. ఈ విషయం సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలిసిన కూడా పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినపడు తున్నాయి. దీనిపైన సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపైన ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

కళాశాలలోనే మధ్యాహ్న భోజనం: ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ ఏడాది జనవరి 4 నుండి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నాము.

**విచారణ చేస్తాం : బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి**

బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు జూనియర్ కళాశాలలోనే మధ్యాహ్న భోజనం పెడుతున్న మాట వాస్తవమే. ఇంటర్మీడియట్ విద్యార్థులు హాస్టల్స్ లో మధ్యాహ్నం భోజనం తిన్నట్లు బిల్లులు పెట్టకూడదు. వార్డెన్లు బిల్లులు తగ్గించి పెడుతున్నామని చెబుతున్నారు. ఈ విషయం పైన స్పష్టత కోసం డైరెక్టర్ కు లేక రాశాము. ఇంకా స్పష్టత రాలేదు. జనవరి నుండి జూన్ వరకు డైట్ బిల్లులను పరిశీలించి , విచారణ చేస్తాం. అక్రమాలకు పాల్పడి ఉండే తప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకుంటాము.

## టిడిపితోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



మాట్లాడుతున్న ఎంపీ బి కే పార్థసారథి

**కనగానపల్లి జూలై 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు మండల కేంద్రంలో ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు మద్యం కుంభకోణం భారీ అవినీతి జరిగిందని దీనిలో సంబంధం ఉన్న వైసీపీ నాయకులందరూ జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. అలాగే హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే .పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ఆయన ఎన్నికల్లో చెప్పిన హామీలైన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకాల అందిస్తున్నారని అలాగే మహిళలకు ఉచిత బస్సు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు త్వరలో అందజేస్తారని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ పార్టీ ఐదేళ్ల అధికారంలో రాష్ట్రం 20 ఏళ్ల ప్రగతి వెనక్కి వెళ్లిందని ఆయన అన్నారు. బీసీ కాలనీ వన్ లో కోటి 30 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. అలాగే బి కే పార్థసారథి ఎంపీ నిధులతో బీసీ కాలనీ వన్ శివాలయం వద్ద కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు15 లక్షల రూపాయలు అలాగే బీసీ కాలనీ టు లో శ్రీ భక్త కనకదాస కళ్యాణమండపం నిర్మాణం కొరకు 60 లక్షల రూపాయల నిర్మిస్తున్న భవనాలకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప,మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, తహసిల్దార్ జీ.వి. ప్రసాద్, ఎంపీడీవో అనిల్ కుమార్, మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 110 ఏళ్ల చరిత్ర ఉన్న ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- ఆర్ట్స్ కళాశాలలో రూ.1.29 కోట్లతో తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ**



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపకులు, టిడిపి నాయకులతో కలిసి ఆయన గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోటి 29 లక్షలతో కళాశాల పిజి అక్యుములేటెడ్ ఫండ్స్ తో ఈ భవనాల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 50 ఏళ్ల నుండి ఇది షెడ్డుగా వుందని ఈ సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. ఆయన కళాశాల తరగతి గదుల నిర్మాణానికి 1.29 కోట్లు, హాస్టల్ భవనాల కోసం 2.45 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు. 110 ఏళ్ల చరిత్ర ఉన్న ఆర్ట్స్ కళాశాలకు ఆడిటోరియం లేదని తన దృష్టికి తీసుకొచ్చారని దీనిని కూడా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఇప్పటికే నగరంలో 8 పాఠశాలలను హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేశామని. దీనివల్ల 70 టీచర్ పోస్టులు అదనంగా వచ్చాయన్నారు. 10 వేలకోట్ల రూపాయలతో తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి పేదల విద్య కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖలో ఎదురవుతున్న అనేక సవాళ్లను ఛాలెంజ్‌గా తీసుకొని మంత్రి నారా లోకేష్ ముందుకెళుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో**

## సాహితీవేత్తలకు ఘనంగా అభినందన సభ

**- సాహిత్యము, రచనల ద్వారా కవులు చేసిన కృషి అపారం - సభలో వక్తలు వెల్లడి**





**అనంతపురం, జూలై 20 (ప్రభాతవార్త బ్యూరో)**



ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయ భవనంలో ఆదివారం ఉదయం ముగ్గురు రచయితులకు సాహిత్య పురస్కారాలు వచ్చిన సందర్భంగా "అభినందన సభ" ను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన ప్రముఖ రచయితలు డా. శాంతి నారాయణ, బండి నారాయణస్వామి,తూముచర్ల రాజారాం లను ఘనంగా సన్మానించారు. ఈ ఈ కార్యక్రమాన్ని బి.ఈశ్వర రెడ్డి అధ్యక్షతన సాహిత్య పురస్కారాలు అందుకున్న శాంతి నారాయణ గురించి డాక్టర్ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, బండి నారాయణస్వామి గురించి ఉప్పలపాటి వెంకటేశులు, తూముచర్ల రాజారాం గురించి డాక్టర్ అంకే శ్రీనివాస్ ప్రస్తావించారు. కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి డాక్టర్ తన్నీరు నాగేంద్ర సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సాహిత్యం, రచనల ద్వారా సమాజానికి చేసిన వారి సేవలను గుర్తించి అభ్యుదయ రచయితల సంఘం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని కల్పించిన పురస్కారాల అందుకున్న ప్రసిద్ధ ప్రముఖ రచయితులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రచయితలు మాట్లాడుతూ.. ఈ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇంత ఘనంగా సన్మానించినందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రచయితలు, కవులు, సాహితీవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**- బ్రిడ్జి లేకపోవడమే ప్రమాదానికి కారణం**

**- ఇప్పటికేనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించేనా..?**



ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన రఘునాథరెడ్డి

**శింగనమల, జులై 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి (61), సావిత్రి (59) ఆదివారం తాడిపత్రి నుంచి శింగనమలకు వస్తుండగా, శింగనమల మరువకొమ్మ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు.. గుమ్మేపల్లి గ్రామానికి చెందిన రఘునాథరెడ్డి-సావిత్రి దంపతులు గత 19 సంవత్సరాల క్రితం తాడిపత్రికి వెళ్లి అక్కడ స్థిర పడ్డారు. అయితే ఆదివారం సొంత గ్రామానికి వెళ్లేందుకు భార్య, భర్తలు వస్తూ శివపురం గ్రామం వద్ద పెద్దమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం శింగనమల క్రాస్ మరువకొమ్మ వద్ద శింగనమల వైపుకి తిరుగుతుండగా వారి వెనకాలే తాడిపత్రి నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు వారి స్కూటీని ఢీ కొట్టడంతో రఘునాథరెడ్డి అక్కడిక్కడే మ ృతి చెందారు. స్థానికులు గమనించి వెనకాలే ఉన్న భార్య సావిత్రిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మరణించినట్లు తెలిసింది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, రోడ్డు ప్రమాదానికి అసలు కారణం బ్రిడ్జి లేకపోవడమేనని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. తాడిపత్రి నుంచి అనంతపురం వెళ్లే వారు శింగనమల క్రాస్ వద్ద శింగనమల వైపుకు తిరగాలంటే రోడ్డు దాటు కోవడానికి ఎటువంటి సౌకర్యం (బ్రిడ్జి) కల్పించకపోవడంతో శింగనమల వైపు ఉన్న అనేక గ్రామల ప్రజలు వారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ దంపతుల మృతితోనైనా ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మరో ప్రమాదం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగానైనా ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



రఘునాథరెడ్డి, సావిత్రి ఫైల్‌ఫోటో

# జిబిసి కాలువ మట్టి అక్రమ రవాణా...

**- అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్న ప్రజా సంపత్తి**



కాలువ నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న దృశ్యం

**విడపనకల్లు జూలై 19 ప్రభాతవార్త**

*రాత్రీపగలూ తేడా లేకుండా మట్టిని తరలించుకుపోతున్నారు కొందరు అక్రమార్కులు. ట్రాక్టర్లు, టిప్పర్లతో యథేచ్ఛగా తరలిస్తూ.. తమనెవడు ఏం చేస్తారులే అన్నట్టుగా అక్రమాలకు పాల్పడుతున్నారు. అయితే ఈ దందా వెనుక అధికారుల అండ ఉందని, మట్టి అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న మట్టి మాఫియా జిల్లా సరిహద్దులు దాటిస్తు మట్టి దందా సాగిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇలా అక్రమంగా సంపాదించిన డబ్బుతో అధికారులను కట్టడి చేస్తూ కనుసైగలతో దందా సాగిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.*

మండల పరిధిలోని జిబిసి కాలువ ( గుంతకల్లు బ్రాంచి కెనాల్ ) పరిసర ప్రాంతాల్లో మట్టి అక్రమ రవాణా కొనసాగుతోంది. అనుమతులు లేకుండా కొందరు ప్రభావశాలులు, ట్రాక్టర్లతో ఈ కాలువ మట్టిని రాత్రి, పగలు తేడా లేకుండా తరలిస్తూ తమ స్వప్రయోజనాల కోసం దోచుకుంటున్నారు. కాలువ నిర్మాణానికి, సాగునీటి సరఫరా మెరుగుదలకు ఉపయోగపడే మట్టిని ఇలా తరలించడం ప్రజా ధనాన్ని నాశనం చేయడమే కాకుండా, కాలువ నిర్మాణాన్ని కూడా భవిష్యత్‌లో ప్రమాదంలోకి నెట్టే ప్రమాదం ఉంది.

ఈ అక్రమ మట్టి తవ్వకాలు మరియు రవాణా కాలువ గట్ల స్థిరత్వానికి ప్రమాదకరమని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారీ వాహనాల ద్వారా మట్టి తరలింపు స్థానిక రహదారులకు కూడా గణనీయమైన నష్టం కలిగిస్తోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టాల్సి న బాధ్యత గల అధికారులు ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తోందని విమర్శలు వస్తున్నాయి. గుంతకల్లు బ్రాంచి కాలువ, కొందరు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతున్న తీరుపై స్థానికులలో ఆగ్రహం వెల్లువెత్తుతోంది. రాత్రివేళల్లో ట్రాక్టర్లు మట్టిని తీసుకెళ్తున్న దృశ్యాలు స్థానికులకు సర్వసాధారణం అయ్యాయి. పక్కనే ఉన్న అధికారులూ దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. మట్టి తరలింపుపై సంబంధిత నీటి పారుదల శాఖ, రెవెన్యూ అధికారులు కళ్లు మూసుకుని ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రజలు పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరం. ఈ పరిస్థితి నిలిచిపోయేంత వరకు కాలువల యొక్క శాశ్వత నష్టం జరగడం అనివార్యం. అధికార యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని, అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలి. కాలువల సంరక్షణ మన బాధ్యతగా భావించి ప్రజలందరూ అవగాహనతో ముందుకు రావాలి. ఈ పరిణామాలపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, అక్రమ మట్టి తరలింపును నిలిపివేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ అవసరం.

కాలువ గట్ల భద్రతను ప్రమాదంలో పడేస్తూ సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు



02ATP20_02ATP20.qxd 20-07-2025 PM 11:22 Page 1



## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమఅరెస్ట్ హేయమైన చర్య


రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

అమరాపురం జులై 20 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమిప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకున్నా వైకాపా రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ఖండించారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక రాజకీ యంగా ఎదుర్కోలేక వైకాపా ముఖ్య నేతలను కీలక వ్యక్తులను కక్షపూరితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార దర్పంతోఅరెస్టు చేయిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష వైకాపా నాయకులపై ప్రతినిత్యం ఏదో ఒక నిందలు వేస్తూ వేధిస్తున్నట్లు అందులో భాగంగానే జగన్ కు అత్యంత సన్నిహితుడు అయినా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని ఎలాంటి సంబంధంలేని లిక్కర్ స్కామ్ లో ఆధారాలు లేకున్నప్పటికీ అరెస్టు చేయడం దారుణమన్నారు. కచ్చితంగా న్యాయం గెలిపి మిథున్ రెడ్డి త్వరలోనే బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమిప్రభుత్వంవైకాపానాయకులనుఎన్నిఇబ్బందులు పెట్టిన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో విశ్వాసంఉన్నదని కచ్చితంగా న్యాయంగెలుస్తుందనిపార్టీనాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా సంయమనం పాటించాలని కచ్చితంగా రాబోవు రోజుల్లో రాష్ట్రంలో అవినీతి పాలన అంతం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పార్టీలో సమిష్టిగా ప్రతి ఒక్కరు కృషిచేసి సంస్థాగతంగా బలం చేసుకొని గ్రామ స్థాయి నుండినాయకులుకార్యకర్తలు పార్టీని గెలుపు దిశగా తీసుకెళ్లాలని జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగాచేసుకోవడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఎంపీ మిథున్ రెడ్డి కచ్చితంగా త్వరలోనే బయటికి వస్తారని న్యాయం ఎప్పుడు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాలాజీ ఆలయానికి విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాతలు

హిందూపురం టౌన్ జులై 20 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయ అభివృద్ధి కోసం పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన రాధా, అంజన రెడ్డి దంపతులు ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు 1,25,116/రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులు విజయ గోపాల్, వెంకటరాముడు, ఆలయ ప్రధాన అర్చకుడు కరణం సత్యనారాయణ స్వామిలకు అందజేశారు. ఆలయానికి విరాళం అందజేయడంతో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫుట్‌బాల్ సీనియర్ జట్ల ఎంపిక


ఎంపికైన జట్లతో అసోసియేషన్ సభ్యులు

హిందూపురం టౌన్ జులై 20

ప్రభాతవార్త శ్రీ సత్య సాయి జిల్లా ఫుట్బాల్ సీనియర్స్ పురుషులు, మహిళల జిల్లా జట్లను ఆదివారం హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ క్రీడామైతనంలో ఎంపిక చేశారు. ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేయడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్షుడు జేవి అనిల్ కుమార్, ట్రెజరర్ శేఖర్, కార్యదర్శి మహమ్మద్ సలీం, ఈసీ మెంబర్ విజయ వాణి, అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమం

- కె.వి.ఆర్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన


కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

హిందూపురం జులై 20 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయని హిందూపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి(కె.వి.ఆర్) విమర్శించారు. ఆదివారం హిమాని కోల్డ్ స్టోరేజ్ లోని తన కార్యాలయంలో వేణు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడంపై ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బ్లాక్ డే గా ప్రకటిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలని అనే నినాదాలు పలుకుతూ, ఎర్ర పుస్తకాలను చేతపట్టి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో లేపాక్షి జడ్పీటీసీ బాణాల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మంజునాథ్, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, నాగరాజు, నాగభూషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిప్పన్న పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష సాధింపుతోనే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి


రవిశేఖర్‌రెడ్డి

మడకశిర టౌన్ జులై 20 ప్రభాతవార్త

రాజకీయ కక్ష సాదింపుతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఇది దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లిక్కర్ కేసులో ఎలాంటి సంబంధం లేకపోయినా రాజకీయంగా ఎదుర్కోవడానికి చేతకాకుండానే ఇలాంటి అక్రమ అరెస్టులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ చర్యతో టిడిపి పతనానికి దారితీస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. కేవలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పై రాజకీయ కక్షతో ఇలాంటి అక్రమ అరెస్టులు చేసిన ఆయన కడిగిన ముత్యం లా తిరిగి వస్తారని ఆయన పేర్కొన్నారు రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలతో అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా ఇలాంటి అక్రమ అరెస్టులు వైకాపా నేతల మీద చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు రాజకీయంగా పెద్దారెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనే శక్తి లేకుండా ఇలాంటి అక్రమాలతో మరింత అధికార పార్టీ నేతలు దిగజారుతున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ అభివృద్ధిపై దృష్టి సారించి కక్ష సాదింపు చర్యలకు స్వస్తి పలకకపోతే భవిష్యత్తులో ఇదే పరిణామాలు ఎదుర్కోసిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ విస్తృతస్థాయి సమావేశం



క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు

లేపాక్షి, జులై 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో వైసిపి మండల కన్వీనర్ నిసార్అహ్మద్ అధ్యక్షతన ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. స్థానిక చేతన కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు మించిన ఘనుడు ఎవరూ లేరన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని మరిచారన్నారు. కూటమి పాలన ఏర్పాటై 13 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను మాత్రం బాబు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. వీటిపై ఇంటింటా వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయన్నారు. వైకాపా నాయకులను కార్యకర్తలను వేధించడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మధుమతిరెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ కార్యదర్శి సురేష్‌రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, లేపాక్షి మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, లేపాక్షి మండల నాయకులతో పాటు పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలి

- నూతన కమిటీ సభ్యులకు డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి దిశా నిర్దేశం


తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి ని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

తాడిమర్రి జూలై 20 (ప్రభాతవార్త)

మండలంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటుకూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండల కమిటీసభ్యులు నిరంతరం పోరాడాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి స్వగృహంలో నూతనంగా ఎంపికైన మండల కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీని అభివృద్ధి చేసే విధంగా సమర్థవంతమైన యువకులతో కూడిన కమిటీని పార్టీ అధిష్టానం నియమించడం జరిగిందని అన్నారు. ప్రతి సభ్యుడు నిత్యం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డిని నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు శాలువ కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కుంటాల పుల్లయ్య, మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, ఎంపీటీసీ చంద్రబాబు, ఉపాధ్యక్షులు ఆర్వేటి శివ, గుజ్జల హనుమంతు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నరేష్ కుమార్ రెడ్డి,ఎస్ హరి, విశ్వనాథ్ , మొగలాయిపల్లి శ్రీనివాసులు, రెడ్డప్పతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పీర్ల పండుగ

తాడిమర్రి జూలై 20 (ప్రభాతవార్త)


జలదికి తరలి వెళ్తున్న పీర్లు

మండల పరిధిలోని నిడిగిల్లు గ్రామంలో ఆదివారం మొహరం పీర్ల పండుగ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవుళ్లను వెండి ఆభరణాలు ప్రత్యేక పుష్పాలం కరణతో అందంగా అలంకరించి గ్రామంలో తెల్లవారుజాము నుండే ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం అగ్నిగుండం ప్రవేశం అనంతరం పీర్ల దేవుళ్ళ ను జలధి కార్యక్రమానికి తరలించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పానకాలు చక్కెర చదివింపులు చేయించి దేవుళ్లను జలధికి సాగనంపారు.

## షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


వైద్య శిబిరంలో వైద్య పరికరాలు అందజేస్తున్న షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్

పెనుకొండ జూలై 20 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీషిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవ్యశ్రీ ఉచిత కంటి ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వైద్య శిబిరంలో 138 మంది రోగులు పాల్గొన్నారు. అందరికీ వినికిడి సమస్య పరీక్షలు నిర్వహించి 87 మందికి అవసరమైన వినికిడి యంత్రాలు, యంత్రాలకు సంబంధించిన బ్యాటరీలు ఉచితంగా అందించడం జరిగింది. మిగిలిన 46 మంది రోగులకు ఫాలోఅప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నవ్య శ్రీ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది శిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సిబ్బంది చిట్టిబాబు హరి వైద్య బృందం పాల్గొన్నారు

## మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

- తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్

గుడిబండ జూలై 20 ప్రభాతవార్త

గుడిబండ మండలంలో జరిగే హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నేడు సోమవారం హోం మంత్రి అనిత, ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటున్నారని కావున మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


మంజునాథ్

## మద్యం కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపు


విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు దృశ్యం

కొత్తచెరువు,జులై 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టును ముమ్మాటికి రాజకీయ కక్ష సాధింపు అని ఇది హేమ మైన దుర్మార్గమైన చర్య అని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని కొత్తచెరువు మండలం వైసిపి నాయకులు విమర్శించారు . వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని, వైఎస్ఆర్సిపి పార్టీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. లేని మద్యం కేసును సృష్టించి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఇబ్బందులకు గురి చేయాలని చంద్రబాబు ప్రభుత్వం చూస్తుందన్నారు, కూటమి ప్రభుత్వం ఏమాత్రం సంబంధం లేని వారందరినీ అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తోందని అన్నారు చంద్రబాబు, కూటమి నేతలు ప్రజల్ని మోసం చేసిన తీరుని వైసిపి ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తుండటాన్ని ఓర్వలేక లేని కేసులను సృష్టించి మా నాయకుల మీద అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. మిథున్ రెడ్డి అక్రమ అరెస్టు ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లోచర్ల రాజారెడ్డి.పాదయాత్ర వాల్మీకి శంకర్ వడ్డే నారాయణ ఎంపీటీసీ. గొద్దల రఫీ. దేరంగుల వెంకట రాముడు. . వడ్డే భాస్కర్, శోధన పల్లి రామాంజనేయులు. వినోద్ కుమార్ రెడ్డి. చంద్రా రాయుడు. సయ్యద్ భా ష. సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓపై దుర్భషలాడిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై కూటమీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు డిమాండ్.


డిపిఓ నాగరాజు నాయుడు ను ఆయన చాంబర్లో కలిసిన గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు

అనంతపురం రూరల్,జులై 20 ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును దుర్భాష లాడడం పరుష పదజాలం తో దూషించిన తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆయనను మున్సిపల్ చైర్మన్ పదవి నుంచి తొలగించి, పార్టీ నుంచి సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకొని ఆయనను వెంటనే అరెస్టు చేయాలని జిల్లాలోని గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు డిపిఓ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేసీ ప్రభాకర్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి పై మాట్లాడిన మాట్ల పట్ల యావత్ పంచాయతీ కార్యదర్శుల అందరూ తీవ్ర మనస్థాపానికి గురి కావడం జరిగిందని,కింద స్థాయి అధికారులతో కూడా ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తూ గ్రామస్థాయిలో కూడా ఏ సమస్య వచ్చిన త్వరతిగతిన సమస్యను పరిష్కరించే దిశగా అంకిత భావంతో పనిచేసే డిపిఓ నాగరాజు నాయుడు పట్ల అమర్యాదంగా మాట్లాడడం ఏమాత్రం సమంజసంగా లేదు, విధి నిర్వహణలో ఆయనకు ఉన్న బిజీ షెడ్యూల్ మరియు డిపోఓ ఆఫీస్ లో తగినంత స్టాఫ్ లేకపోయినా దాదాపు మూడు నెలల నుండి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు బదిలీల నుండి గ్రేడ్ 6 పంచాయతీ కార్యదర్శుల బదిలీల విషయంలో బిజీగా ఉండి కొన్ని పనులు ఆలస్యం అవ్వడం జరిగింది, ఏదైనా పని ఉంటే సామరస్యంగా చెప్పి చేయించుకోవాలి కానీ ఇలా బహిరంగంగా దూషించడం పట్ల యావత్ జిల్లా పంచాయతీ కార్యదర్శులు అందరూ తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కరువు పనికి కరువు కాలంలో కొత్త కండిషన్‌లు అమలు

- ఈ కొత్త కండిషన్లతో ఉపాధి కూలీలు తీవ్రంగా నష్టపోవుతారు
- రూరల్ మండల ఆదర్శ రైతు ఆలమూరు సుబ్బారెడ్డి

అనంతపురం రూరల్, జులై 20 ప్రభాతవార్త


రైతు ఆలమూరు సుబ్బారెడ్డి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో కొత్త కండిషన్లు తీసుకువచ్చి ఉపాధి కూలీల నోటిలో మట్టి పట్టడం జరుగుతుందని ఈ కండిషన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసము ఉంచుకోవాలని రూరల్ మండలం ఆదర్శ రైతు ఆలమూరు సుబ్బారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కొత్త కండీషన్ లు అమలు చేయడం జరుగుతుందని ఈ కండిషన్ వలన ఉపాధి పనులకు పోయే కూలీలు ఎంతోమంది తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని ఇకపై కూలీలకు డబ్బులు రావాలంటే పనిచేసే చోట కూలీలను 2 సార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పెట్టాలని,నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్లో కార్మికుల ఫోటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫోటో ఉదయం 9గంటలకు తీసి అప్ లోడ్ చేయాలి. తర్వాతి ఫోటో సాయంత్రం 4గంటలకు తీయాలని,ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫోటోలను పంచాయతీ సెక్రెటరీలు పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్రం పేర్కొందని, మండల స్థాయి అధికారులు ఎన్ని ఫోటోలు సరిగ్గా తీశారు, ఎన్ని తియ్యలేదని చెక్ చేయాలని అదే విదంగా గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫోటోను స్టోర్ చేయాల్సి వుంటుందన్నారు.

## అలగార స్వామికి కేజీ వెండి గొడుగు సమర్పించిన జడ్పిటిసి కుటుంబం

అనంతపురం రూరల్, జులై 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీ లో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రజలు చిన్న పీర్లగా పండగ మహోత్సవాన్ని మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ పీర్ల పండగ సందర్భంగా రూరల్ మండలం జడ్పిటిసి చంద్ర కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని అలగార స్వామికి ఒక కిలో వెండి గొడుగు సమర్పించి ఆయన మొక్కులు తీర్చుకోని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భార్య ప్రశాంతి, అఖిల్, సాయి, పురుషోత్తం, తిరుమలయ్య ఓబులేసు, వీరితోపాటు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


అలగార స్వామికి కిలో వెండి గొడవను సమర్పించిన వధూరాలు జడ్పిటిసి ← కుటుంబ సభ్యులు.

## ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ ప్రజాస్వామ్య గెలుపు

- తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ


సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి, జులై 20, ప్రభాతవార్త

వైయస్సార్సీపి నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీసులు మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యం యొక్క గెలుపని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అన్నారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో కల్తీ మద్యం వల్ల వందలాది మంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోయారనీ, బాధ్యత వహించాల్సిన నాయకులే అక్రమ మద్యం వ్యాపారంలో పాలుపంచుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత కల్తీ మద్యంపై ఉక్కు పాదం మోపడంతో మిథున్ రెడ్డి అరెస్ట్ ఈ కుంభకోణానికి కేంద్రబిందువుగా ఉన్నవారిపై నిజాలు వెలికి వస్తున్నాయన్నారు. ఈ కేసులో మరిన్ని నిజ ,నిజాలు బయటికి వస్తాయని అందులో ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి తో పాటు పలువురు కూడా జైలు పాలవుతారని ఆరోపించారు. ఈ స్కాములో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే కల్తీ మద్యమైన జగన్ బ్రాండ్లను నిషేధించారని, అన్ని రకాల బ్రాండ్లను ప్రజలకు చేరువ చేశారని తెలియజేశారు.

## పేరూరు గురుకుల పాఠశాలలో ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న న్యాయవాది ప్రతాప్‌రెడ్డి

రామగిరి, జులై 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరూరు మహాత్మాజ్యోతిబా బాలుర గురుకుల పాఠశాలలకు విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు సాహితీ గగన్ మహల్ ట్రస్టు ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్‌ను రూ.1.70 లక్ష కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద కాంటినెంట్ కాఫీ లిమిటెడ్ హైదరాబాద్ వారు ఈ ప్లాంట్‌ను వితరణ చేశారు. సాహితీ గగన్ మహల్ ట్రస్టు అధ్యక్షుడు న్యాయవాది ప్రతాప్‌రెడ్డి ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఈ ట్రస్టు ఎంతో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ఇదే రిపీట్ అవుతాది: ఎంపీపీ హేమలత

అనంతపురం రూరల్, జులై 20 ప్రభాతవార్త


హేమలత

వైఎస్ఆర్సిపి పార్లమెంటు పక్ష నేత ఎం పి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును వైఎస్ఆర్సిపి పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అదే విధంగా, అధికారాన్ని అడ్డు పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వము భవిష్యత్ లో మూల్యం చెల్లించక తప్పదని మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇదేరిపీట్అవుతుందని అనంతపురం జిల్లా ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షురాలు ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత అన్నారు. ఆదివారం ఆమె రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుపై స్పందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు జనాల ఆలోచనలను డైవర్ట్ చేయడానికే కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్, రాజకీయ కక్ష సాధింపు, పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే కూటమి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారనిదుయ్యబట్టారు. రాజకీయ దురుద్దేశంతో రాజకీయంగాఎదుర్కోలేక ... అసలు జరగని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్ట్‌లు చేస్తున్నారని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఏ మాత్రం సహించబోమని ... ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామని ఆమె తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ... మా అధినేత జగన్ ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా కుట్రలు పన్నుతూ మా నేతలను అరెస్టు చేస్తున్నారని అన్నారు. మా పార్టీ నేతలను కూడా కూటమి ఎమ్మెల్యేలు చాలా దారుణంగామాట్లాడుతున్నారని.కానీ సీఎం చంద్రబాబు వాటి గురించి స్పందించకుండా ఇలా మా పార్టీపై అక్కసు చూపుతున్నారని ఆరోపించారు.

## సీనియర్ పాత్రికేయుడు కిష్టప్ప హఠాన్మరణం

- సంతాపం ప్రకటించిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

పుట్టపర్తి (కల్చరల్), జూలై 20, ప్రభాతవార్త


కిష్టప్ప (ఫైల్ ఫోటో)

పుట్టపర్తికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కిష్టప్ప హఠాన్మరణం చెందారు. ఆయన గత 15 సంవత్సరాలుగా పుట్టపర్తి లో పాత్రికేయ వృత్తిని నిర్వహిస్తూ వస్తున్నారు. తన స్వగ్రామమైన పెద్ద కమ్మవారిపల్లిలో ఇంటి ముందు నడుచుకుంటూ వెళ్తూ ఒక్కసారిగా క్రిందకు పడి ఆయన హఠాన్మరణం చెందారు. ఆయన హఠాన్మరణం పట్ల ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి బాబు, ఐజేయు కౌన్సిల్ నెంబర్ శ్రీనివాసులు, సీనియర్ పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రఘాఢ సంతాపం తెలియజేశారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## మండలంలో ఎంఆర్పిఎస్ సమావేశం

గుడిబండ జులై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ దేవాలయం ప్రాంగణంలో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సోదరులు ఎంఆర్పిఎస్ మండల కమిటీని నియమించారు. ఈ క్రమంలో ఎంఆర్పిఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా పిఎన్ మంజునాథ్, ఉపాధ్యక్షులుగా హనుమంత రాయుడు, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, గౌరవాధ్యక్షులుగా ఎల్కె నరసింహప్ప, బిహెచ్ రాయుడు, ఎస్ఆర్ నాగరాజు, భూతరాజు, చంద్రశేఖర్, గౌరవ సలహాదారులుగా కొంకల్లుశివన్న, నరసింహ మూర్తి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ తరుపున దళితుల అభివృద్ధి, అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నరసింహరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ఎంఆర్పిఎస్ నాయకులు

03ATP20_03ATP20.qxd 20-07-2025 PM 11:53 Page 1



## అబాకస్, మెంటల్ అరిథమేటిక్ పోటీల్లో మెరిసిన ఎక్సలెంట్ అబాకస్ కోసింగ్ సెంటర్ విద్యార్థులు



కోచింగ్ అనంతరం అబక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

ఆదివారం తాడిపత్రిలోని సత్య సాయి కళ్యాణమండపంలో తాడిపత్రి ప్రణవ్ అబాకస్ సంస్థ వారిచే నిర్వహించబడిన అబాకస్, మెంటల్ అరిథమేటిక్ పోటీల్లో అనంతపురం ఎక్సలెంట్ అబాకస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాణించినట్లు నిర్వాహకుడు ఎన్.రుకేష్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో 34 మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు చాంపియన్ ఆఫ్ చాంపియన్, ఏడుగురు చాంపియన్, పన్నెండు టాపర్, పది విన్నర్, ఒకరు రన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చదువుతో పాటు అబాకస్ వంటి మానసిక విజ్ఞానాన్ని పెంపొందించే వాటిపై కూడా సాధన చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## మనసిచ్చి మోసపోయా, ప్రశ్నించే గొంతుక పాటల రిలీజ్

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త



పాటలను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్ బ్యాంక్ మీటింగ్ హాల్‌లో జరిగిన డైరెక్టర్‌గా, నిర్మాతగా, నటుడిగా తమ్ముడు ప్రేమచంద్ నటించిన "మనసిచ్చి మోసపోయా" పాట, తరిమెల రాజు డైరెక్టర్ గా పవన్ వీడియోగ్రఫీలో హరి మాస్టర్ నృత్య కల్పనలో రూపొందిన మహిళా చైతన్య పాట "ప్రశ్నించే గొంతుక " పాట రెండు పాటలు రిలీజ్‌కు ముఖ్య అతిథులుగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్, అనంతపురం రూరల్ సీఐ శేఖర్, అలాగే బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రచర్ల హరి హాజరై ఆహ్వానించిన నిర్వాహకులకు, కృతజ్ఞతలు తెలియజేస్తూ.. రెండు పాటలు కూడా చాలా బాగున్నాయి. అని అందరూ ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... మట్టిలో మాణిక్యాలను ఆదరించాలని అనంతపురం జిల్లాలో ఉన్న కలలు కళాకారులకు చేయూతనివ్వాలని ఇంతటి ప్రతిభా పాటవాలు కలిగి ఉన్న రెండు పాటల్లో నటించిన నటీనటులందరికీ సాంకేతిక, నిపుణులందరికీ, కళాకారులందరికీ విచ్చేసిన కళామతల్లి ముద్దుబిడ్డలందరికీ శుభాభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో అనంతపురం జిల్లా క్యాతిని ఇనుమడింపజేస్తూ మరింత మందిని చైతన్యవంతులు చేసే విధంగా మంచి పాటలకు శ్రీకారం చుట్టాలని మరింత మంది కళాకారులు అభివృద్ధి చెందాలని కలలు కళాభిమానులు అందరూ బాగుండేలా ప్రభుత్వం చేయూతనందించాలని ప్రజలు కూడా తమ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

## దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న దూదేకుల ఉద్యోగల సంక్షేమ సంఘం నాయకులు

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

నగరంలోని దూదేకుల భవనం ఆదివారం అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యా ర్థుల విద్యా భ్యాసం కోసం మరియు విద్యార్థుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని, విద్యా భ్యాసం వల్లే ఉన్నత శిఖరాలను అధి రోహించవచ్చునని తెలియజేశారు. అంతేకాకుండా దూదేకుల సమాజాన్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలని వక్తలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పగిడాల సిద్దయ్య ఆధ్వర్య ంలో అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షులుగా సి మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా షేక్షావలి ,కోశాధికారిగా బాబయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అక్బర్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బ్రహ్మం, ఉపాధ్యక్షులుగా బాబయ్య, రవీంద్ర, బావాజీ, నబి రసూల్, బాబా, రాజకుల్లాయప్ప, దస్తగిరి, వన్నూర్ బీ, అల్లాబకాష్, మహబూబ్ బాషా, సుభాన్, వజీర్ భాషా, భాషా, రఫీ,తదితరులను కమిటీ ఉపాధ్య క్షులుగా, కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీని అందరూ ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చమన్ సాహెబ్ కుమారుడు ఉమర్ ముక్తియార్, దీజూలీతి శిదీ సలీం, సంఘ నాయకులు ఖాసిం, మహబూబ్ సాహెబ్, రఫీ, వన్నూరప్ప, చాంద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి - ఎస్‌టియు నేతలు




మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

ఎస్‌టియు జిల్లా కార్యాలయము నందు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్య లను చర్చించడం జరిగినది. ముఖ్యంగా బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని వారికి పొజిషన్ ఐడి లు లేవని, జీతాలు ఆలస్యం చేయడం చాలా అన్యాయం. రెండు నెలలుగా వారికి జీతాలు రాలేదు ప్రభుత్వం ఆలస్యం చేయకుండా ప్రత్యామ్నాయంగా వారికి జీతాలు చెల్లించే మార్గం ఆలోచించాలని ఎస్‌టియు జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ సీనియర్ నాయకులు పి.వి శివ య్య ఆచారి, ఎస్.సురేష్ కుమార్, జిల్లా నాయకులు జి.మల్లికార్జునే, జి నారాయణ స్వామి, మండల నాయకులు రామకృష్ణ, కె.చంద్ర శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదకొండు సంవత్సరాల బిజెపి సుపరిపాలన సందర్భంగా కరపత్రాలు పంపిణి కార్యక్రమం



కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో బిజెపి నేతలు

కూడేరు, జులై 20 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పదకొండు సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో కూడేరు మండలం పి నారాయణపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం పదకొండు సంవత్సరాలలో చెందిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ పథకాలు ప్రజలకు వివరించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరంజీవిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మ్యాస్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రామాంజనేయులు,సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు,బి గోపాల్ మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున. ఎస్సీ మోర్చా నాయకులు రాము,మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు,నాయకులు యుగేందర్ రెడ్డి,లింగారెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు అనసూయమ్మ, మరియు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం ఆదిశేషయ్యకు ఘనసన్మానం



హెచ్‌ం ఆదిశేషయ్యను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 20 ప్రభాతవార్త

ఎస్ఎల్‌టిఏ-ఎపి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం పని చేసి, ఇటీవల జరిగిన పదోన్నతులలో పాఠశాల తెలుగు సహాయకుల నుండి ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆదివారం నగరంలోని రెవెన్యూ భవన్ ఎస్ఎల్‌టిఏ-ఎపి అనంతపురం జిల్లా శాఖ ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శీలిగితి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఎల్‌టిఏ-ఎపి గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్లపర్తి శివానందరెడ్డి, ఎపి జెఎసి-అమరావతి జిల్లా అధ్యక్షులు ఆర్ఎన్.దివాకర రావు హాజరై మాట్లాడుతూ....ఆదిశేషయ్య ఎస్ఎల్‌టిఎఎ జిల్లా అధ్యక్షులుగా 13 సంవత్స రాలుగా భాషోపాధ్యాయులకు సేవలు అందించారని, 2019 ఉన్నతీకరణ పదోన్నతుల కొరకు అనేక ఉద్యమాలు చేసి భాషా పండితులకు అందని ద్రాక్ష లా ఉన్న పదోన్నతుల ఫలాలు అందించడంలో తన వంతు పాత్ర పోషించారన్నారు. ఏపీజెఎసి అమరావతిలో ఎస్ఎల్‌టిఏ భాగస్వామ్య సంఘమని, అనేక ఉద్యమాలలో ఎస్ఎల్‌టిఏ చురుకుగా పాల్గొనిందన్నారు. ప్రస్తుతం మరొక భాషా ఉద్యమం రావాల్సి న అవసరం ఉందన్నారు. భాషా పండితుల పదోన్నతుల సాధనలో భాషా పండితుల పోరాటం స్ఫూర్తిగా నిలిచిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఏ, పోర్టో రాష్ట్ర అధ్య క్షు లు కరణం హరికృష్ణ, ఎం ి ఎస్ఇఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ భాస్కర్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కా ర్యదర్శు లు విజయ లక్ష్మి, శోభా మణి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, ఎస్టీయూ సూర్య డు, జైపాల్ నాయుడు, పూర్వ జిల్లా అధ్యక్షులు లక్ష్మినారాయణ, పీడీ అసోసియేషన్ నాయకులు అక్కులప్ప, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రభాకర్, నరసింహారెడ్డి, కేశవ మూర్తి, గిరిజన ఉపాధ్యాయ సంఘం డెగావత్ రవీంద్ర నాయక్, శివమూర్తి, ఉమా మహేశ్వర్, శ్రీధర్, ఎన్‌టిఏ గోపాలప్ప, రాముడు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటే శులు, నాయకులు హరినాథ్, కరియన్న, నిలోఫర్ జాన్, ప్రసన్న లక్ష్మి, మోతిలాల్, తులసీదాస్, ఆదిమూర్తి, రవి,నాగేంద్ర, శివయ్య, శ్రీరాములు, శ్రీలత, సుధీర్, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, తిమ్మప్ప, రామాంజనేయులు, వెంకటరాముడు, రామకృష్ణ, ఉజ్జినప్ప, నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి వందలాదిమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసమర్థ పాలనను కప్పి పుచ్చుకునేందుకే అక్రమ అరెస్టులు

### - నిరోధషిగా మిథున్‌రెడ్డి బయటికి వస్తారు - అక్రమ కేసులకు భయపడే ప్రశక్తే లేదు - వైసీపి విద్యార్థి యువజన సేతల స్పష్టీకరణ



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆ పార్టీ యువజన విద్యార్థి విభాగం నేతలు విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి మిథున్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసిపి విద్యార్థి యువజన విభాగం నేతలు నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి అక్రమ అరెస్టులపై నినదించారు. వ్యూ స్టాండ్ విత్ మిథున్‌రెడ్డి అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఒక రాక్షస క్రీడను ప్రారంభించిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి న చంద్రబాబునాయుడు వాటిని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట కుట్రలకు తెరలేపు తున్నారన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా మిథున్‌రెడ్డిని రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ అరెస్టులు చేశారని విమర్శిం చారు. కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు నమోదు చేసినా వైసిపి శ్రేణులు భయపడరని నిర్ధోషఫజగా మిథున్‌రెడ్డి భయటకు వస్తారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతి నాయుడు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివా సులు నాయక్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి పాలె జయరామ్‌నాయక్, సాంస్కృతి విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గౌస్‌బేగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దళితులు, గిరిజనులకు రక్షణ కరువు

### సామూహిక లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం చేయాలి

### అనంతపురం సర్వజనాస్పత్రి ఎదుట వైసీపీ నేతల ఆందోళ



ధర్నా నిర్వహిస్తున్న వైసీపీ శ్రేణులు

అనంతపురం సిటీ, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు జరుగు తున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని ఏడు గుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలికను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం శ్రీసత్య సాయి జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర హోంమంత్రి అనితను అడ్డుకుంటామని హెచ్చరించారు. రామగిరి మండలంలోని ఏడుగుర్రాలపల్లిలో సామూహిక లైంగిక దాడికి గురైన దళిత బాలిక మూడు రోజుల క్రితం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం గోప్యంగా ఉంచగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ జన, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, మహిళా విభాగం నేతలు అనంతపురం సర్వజనాస్పత్రిలో బాలి కను పరామర్శించేందుకు వెళ్లారు. అయితే పోలీసులు అడ్డుకో వడంతో ఆస పత్రి ఎదుటే వారు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రానికి హోంమంత్రిగా ఉన్న అనిత దళితురాలై ఉన్నా తమ వర్గానికి న్యాయం జరగడం లేదని అన్నారు. ఇటీవల మహిళా కమిషన్ చైర్‌పర్సన్ జిల్లాకు వచ్చి వెళ్లినా దళిత బాలికకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఆ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని పేర్కొన్నారు. తల్లీబిడ్డ సంరక్ష ణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు. బాధిత బాలికను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అడ్డుకోవడం దారుణమన్నారు. మనం ప్రజా స్వామ్యంలో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? అంటూ ధ్వజమెత్తారు. అలాగే అనంతపురంలో ఇంటర్ చదు వుతున్న గిరిజన విద్యా ర్థిని తన్మ యిని హత్య చేసినా ఆ కుటుంబాన్ని ఆదు కున్న దాఖలా లేద న్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎమ్మె ల్యేలుగా గెలిచినా దళితుల సంక్షే మం గురించి ఆలో చించ డం లేదన్నారు. దళిత సంఘాల ద్వా రా రాజకీయంగా ఎదిగిన ఎంఎస్ రాజు అదే దళి తులకు అన్యా యం జరిగుతుంటే నోరు మెద పట్లేదని మండి పడ్డారు. ఏడు గుర్రాలప ల్లిలో దారుణ ఘటన జరిగితే బాధిత బాలికను పరా మర్శించే ఓపిక హోం మంత్రి అనితకి లేదా? అని ప్రశ్నిం చారు. సోమవారం మడకశిర పర్యటనకు వస్తున్న హోంమంత్రిని అడ్డుకు ంటామని అల్టిమేటం జారీ చేశారు. బాధితుల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కాగా ఆందోళన చేస్తున్న నాయకులను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలో వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌బాబు నాయక్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసులూరి ఓబుళేసు, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, యువజన విభాగం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యు వజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపా ధ్యక్షుడు ఉదయ్, నగర కార్యదర్శి మైను, శింగనమల ఎస్సీ సెల్ అధ్య క్షుడు ఆంజనేయులు, నార్పల మండలం దుర్గం సర్పంచ్ సాకే రామాంజినేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు సాకే శివశంకర్, బుక్కరాయసముద్రం సర్పంచ్ పార్వతి, రాప్తాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆలమూరు ఓబుళేసు, రాంబాబు, మారుతి, జయరాం, నాగేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలనను కొనసాగిస్తున్న చంద్రబాబునాయుడు

### - ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం - కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపిన ఎన్డీఏ ప్రభుత్వం - ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి



చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి.

పామిడి, జులై 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో నియంత పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కక్షసాధింపు రాజకీయాలకు తెరలేపారని వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యవస్థ లను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసును బనాయించి అరెస్టు చేయటం ధుర్మార్ఘపు చర్యగా ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి అభివర్ణించారు. పారదర్శకమైన పాలనను అందిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రాష్ట్రంలో ఎక్కడచూసినా ఎన్డీఏ కూటమి శ్రేణులతో బెల్టుషాపులు, ఇసుక అక్రమ రవాణా, దౌర్జన్యాలు, షటిల్‌మెంట్లు చేయిస్తూ ప్రజాధనాన్ని దండుకుంటున్నారని విమర్శించారు.

చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్ పాలనంతా కుట్రలు కుతంత్రాలతో సాగుతోందని ఉద్యోగులను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేయటమే అందుకు నిదర్శనం అన్నారు. దౌర్జన్యాలు దాడులతో భయభ్రా ంతులకు గురిచేస్తూ దోచుకోవటం దాచుకోవటం సిద్దాంతాన్ని వంట బట్టించుకున్న ఎన్డీఏ పాలనలో ప్రజలు జీవించే హక్కులను కో ల్పోతున్నారని ఆరోపిం చారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమాన్ని గాలి కొది లిన చంద్ర బాబునా యుడు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కుటుం బ సభ్యులను రాజకీయం గా ఎదుర్కొనే ధైర్యం లేకనే అక్రమ కేసులను బనాయిస్తూ అరెస్టులతో వేధిస్తుం డటం ఎంతవ రకూ సమంజసమని ప్రశ్నించారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డితో చనువుగా ఉంటూ పార్టీలో కీలకంగా వ్యవహరి స్తున్న ఎంపీ మిథున్‌రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేసిన పాలకులు ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి హెచ్చరించారు.

## సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

### - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు వెల్లడి - లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన



మహిళను పరీక్షిస్తున్న కంటి వైద్యనిపుణులు

పామిడి, జులై 20 ప్రభాతవార్త

సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, అధ్యక్షులు రఘువీర్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కంటిచూపు జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుందని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేశారు. బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు డాక్టర్ అబ్దుల్ అబీద్ మాట్లాడుతూ సృష్టిలో మానవ జన్మ అద్భుతమైనదని అందులో కంటిచూపు దేవుడు ఇచ్చిన వరం అంటూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ అబ్దుల్ అబీద్ కంటి చూపు మందగించిన 250 మందిని పరీక్షించి అందులో 70 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కం టి పరీక్షలు చేయించుకో వటా నికి వచ్చిన ప్రజలతో శ్రీ భావ సార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిబి.రానికి విశేష స్పందన లభించి నట్లైంది. లయ న్స్‌క్లబ్ అధ్యక్షులు రఘు వీర్‌రావు కంటి పరీక్షలు చేయి ంచుకోవటానికి వచ్చిన వారంద రికీ అన్న దానం చేశారు. ఈకార్యక్ర మంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శాంతిప్రియ, పామిడి ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివా సులు, డైరెక్టర్లు షేక్షావలి, రోషన్ జమీర్, ప్రసాద్, గంగశేఖర్, సుహాస్, సాయికిరణ్, బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి మేనేజర్ శివప్రసాద్, శివశంకర్, లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు మూడో తేదీ నుంచి జిల్లా యోగాసనాల పోటీలు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం 2025 జిల్లా స్థాయి యోగాసనా పోటీలు ఆగస్టు మూడో తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు ఉరవకొండలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (సెంట్రల్ స్కూల్ )లో నిర్వహించబడును అని యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం అధ్యక్షుడు ఎం.రాజాశేఖర్ రెడ్డి తెలియజేసినారు. వీటికి సంబంధించిన పాంప్లెట్‌ను ఆదివారం ఉదయం వివేకానంద భవన్‌లో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపూర్ సభ్యులు దివాకర్, పుల్లయ్య, తారక్ రామయ్య, కృష్ణ, సుశీల, నాగ భూషణ, పరమేశ్వర్ రెడ్డి విడుదల చేశారు. ఈ పోటీలలో 10 సంవత్సరముల నిండి 55 సంవత్సరములలోపల ఉన్న వారందరూ ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులన్నారు. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వం క్రీడలు, యువజన మంత్రిత్వ శాఖచే గుర్తింపబడిన యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్. ఈ సంస్థ ద్వారా రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారు ఖేలో ఇండియా, అస్మితా గేమ్స్, ఉమెన్ లీగ్ మొదలగు పోటీలలో పాల్గొనుటకు అర్హత సంపాదించుకొనవచ్చును. అదేవిధంగా జాతీయస్థాయిలో గెలుపొందిన వారు ఏషియన్ గేమ్స్ ఒలంపిక్ గేమ్స్ మొదలగు వాటిలో పాల్గొనవచ్చునన్నారు. ఈ అసోసియేషన్ ద్వారా నిర్వహింపబడిన రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో విజేతలకు ఉద్యోగంలో స్పోర్ట్స్ కోట కింద రిజర్వేషన్ కలదు. సబ్ జూనియర్, జూనియర్ సీనియర్, మాస్టర్స్ అను విభాగంలో పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలకు సంబంధించిన సిలబస్ రిజిస్ట్రేషన్ మొదలగు వివరములకు 9963028694, 9963498250, 9440288899 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## జిల్లా మాజీ సైనికుల సంఘం నేతల సమావేశం



జిల్లా మాజీ సైనిక సంఘం నేతలు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోని వికె భవన్‌లో అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం (రిజిస్టర్ నెంబర్ 118/1982) అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ సూచనల మేరకు మాజీ సైనికులు, వీర నారుల నుండి దాదాపు 400 మంది అర్జీలు ఇంటి పట్టాలకు గాను సంఘ కార్యవర్గ సభ్యుల ద్వారా స్వీకరించారు. వీలైనంత త్వరలో మాజీ సైనికులకు ఇంటి పట్టాలు మంజూరు చేయిస్తామని శాసనసభ్యులు తెలిపినందున ఇంటి పట్టాల స్వీకరణ నేటితో ముగించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కెప్టెన్ పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ టీ తిమ్మారెడ్డి, కుమారస్వామి, శివశంకర్, ఈశ్వరయ్య, నాగిరెడ్డి, రంగారెడ్డి, నాగరాజు, హుస్సేన్, బాలస్వామి, మహమ్మద్ గౌస్, సంజీవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1994 నుంచి 1999 వరకు కలిసి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఆనాటి గురువులు, మ్యాథ్స్ టీచర్ నామ్‌దేవ్, లక్ష్మిరెడ్డి, తెలుగు పండిత్ పెద్దయ్య, చంద్రశేఖరశర్మ, శేషాశర్మ, డ్రాయింగ్ టీచర్ బంగారప్ప, పిఇటి ఆదినారాయ ణమ్మ, శింగనమల జడ్పిహెచ్‌ఎస్ స్థల దాత ఉస్తిపల్లి సుబ్రహ్మణ్యం కుమారుడు నాగరాజు, అటెండర్ వెంకటలక్ష్మిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గత తమ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుని సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపి, తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్యాళ్ల నాగేంద్ర, తోటి విద్యార్థులు తమతోపాటు చదివి అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న ఎర్రిస్వామి (శింగనమల)కి రఘునాథరెడ్డి 30వేలు, రాఘవాచారి (రోటరీపురంకు) లోకనాథ్‌రెడ్డి 20వేలు, ఎస్ఐ సునీల్‌కుమార్ ఆర్థిక సాయం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో వారికి ఉపాధి కల్పన కోసం సహకరిస్తామని హామీ ఇచ్చారు. తమ మిత్రులకు ఎటువంటి సహాయ సహకారాలైనా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు బ్యాళ్ల నాగేంద్ర, భయపరెడ్డి, కె.బాబా, రఘునాథరెడడ్డి, ఎం.రాము, విశ్వనాథ్‌రెడ్డి, వి.నాగేశ్వర్‌రెడ్డి, సునీల్‌కుమార్, నాగప్రదీప్‌స్వామి, చంద్రమోహన్, భాస్కర్, నరేంద్రనాథ్‌రెడ్డి కృష్ణమూర్తి, సుబ్బరాయుడు, తిరుపతయ్య, ఈశ్వరయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

## జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్థన ఖండిస్తున్నాం

### - ఆల్ ఇండియా వాల్మీకి గెజిట్ ఆఫీసర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పంచాయితీ అధికారి (డిపిఒ) నాగరాజునాయుడుపై జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్థనను ఖండిస్తున్నట్లు ఆదివారం ఆల్ ఇండియా వాల్మీకి గెజిట్ ఆఫీసర్స్ అసోషియేషన్ అధ్యక్షులు నరహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పరిపాలన పరమైన సమస్యలు ఉంటే అవి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులను చేయించుకోవాలన్నారు. కానీ ఇలా ఎన్నో సంవత్సరాల నుంచి నియమ నిబద్దలతో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగిని పరుష పదజాలంతో మాట్లాడి అవమానించడం అన్నది సబబు కాదన్నారు. ఇటువంటి సంఘటనల వలన సమాజంలో ఉద్యోగుల విలువలు, ఎంతో వెనుకబడి ఉన్న వాల్మీకుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి కనిపిస్తున్నాయన్నారు. కావున జెసి ప్రభాకర్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారు సంఘం తరుపున కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు జులై 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరులో గల లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఆదివారం 1988-1995 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఒకటవ తరగతి నుండి 7వ తరగతి వరకు చదివిన విద్యార్థులు 37 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుచుకొని ఒకరికొక్కరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలు తెలుకున్నా రు.చదివిన బడి పరిసరాలును చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ,చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భ ంగా తమకు విద్యాను నేర్పిన గురువులను పూలు చల్లుతూ ఊరేగింపుగా తీసుకొచ్చారు.ఉపాధ్యాయులను శాలువలతో,పూలమాలతో ఘనంగా సన్మానించారు.అందురు కలిసి విందు భోజనాలు చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు కలిసి ఆట,పాటలతో ఆనందగా గడిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు తేరిసమ్మ, లూర్దుమేరి, నిర్మలమ్మ ,ప్రకాష్‌రెడ్డి,సుందరావు, ప్రసాద్‌రావు,గోవిందరెడ్డి ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర హోం శాఖ మంత్రి పర్యటించే ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ రత్న, ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూలై 20 ప్రభాతవార్త.

హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం మడకశిర నియోజకవర్గంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ .రత్న ఐపీఎస్. ఎమ్మెల్యే రాజుతో కలిసి పరిశీ లించారు. క్యాంపు కార్యాలయం నుండి ఇండియన్ గార్మెంట్స్ పరిశ్రమను , పట్టణంలోని అమరాపురం బస్టాండ్‌లో జరిగే బహిరంగ ప్రదేశాలను పరిశీ లించారు .ఈ సందర్భంగా హోం మంత్రి పర్యటనలో పోలీసు బందో బస్తు, తదితర ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.హోం మంత్రి పర్యటించే ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఎక్కడ ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించరు.రాష్ట్ర హోం శాఖ మంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. అగలి నుండి రొల్ల వైపు వచ్చేవారు మడకశి నుండి సాయిబాబా టెంపుల్ జూనియర్ కాలేజీలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గుడి బండ, అమరాపురం నుండి వచ్చే వాహనాలు మడకశిర టౌన్‌లో గల జూనియర్ కళాశాలలో వాహనాలు నిలిపేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ విషయాన్ని వాహ నదారులు అందరూ గమనించాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సింగప్ప. సీఐలు, రూరల్ రాజకుమార్. అర్బన్ నగేష్. అధికారులు తదితరులు పాల్గొన్నారు .



హోంశాఖ మంత్రి పర్యటించే ప్రదే శాలను పరిశీలిస్తున్న ఎస్పి, రత్న, ఎమ్మెల్యే రాజు.

## కొడికొండ చెక్‌పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర

చిలమత్తూరు, జూలై 20 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్‌ను ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్‌పోస్టులో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన మంత్రి, దాని పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వాహనాల తనిఖీల్లో మానవీయ తప్పిదాలు తగ్గించేందుకు ఆధునిక యంత్ర పరికరాల వాడకాన్ని పరిశీలించాల్సిందిగా ఎక్సైజ్ సిబ్బందికి సూచించారు.

తనిఖీ ప్రక్రియ మరింత సమర్థ వంతంగా వుండాల న్నారు. సిబ్బందితో మాట్లాడిన మంత్రి, వారి విధుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో ఓఎస్‌డి కె.ఎల్. గోపాల్, అనం తపురం మద్యనిషేధం ఎక్సైజ్ ఉప కమీషనర్ పి.నాగమద్దయ్య, శ్రీసత్య సాయి జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.నర సింహులు, చెక్‌పోస్ట్ సిఐ శ్రీధర్, ఎస్ఐ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలు పనితీరు అడిగి తెలుసుకుంటున్న మంత్రి కొల్లు రవీంద్ర

## మా కష్టాల కన్నీటిలో మీ ఆదరణ మరువలేనిది..!

**ః పదవీ విరమణ సందర్భంగా వార్డెన్ బసవరాజుకు పూర్వ విద్యార్థుల సన్మానం**

**ః ఇగుడూరు గంగమ్మ సమక్షంలో వినూత్న ఆత్మీయ సత్కార, సమ్మేళనం**

తాడిపత్రి, జులై 20, ప్రభాతవార్తః

ఎక్కడైనా పూర్వ విద్యార్థులు తరచుగా తమ పూర్వ ఉపాధ్యా యులను ఆహ్వానించి సత్కరించుకోవడం ఆనవాయితీ. కానీ ఓ సంక్షేమ వసతి గృహ అధికారిని ఓ ఆలయ ఆవరణంలోకి ఆహ్వా నించి ఆత్మీయ సత్కారాన్ని అందించడం అరుదుగా జరుగు తుంటుంది. అలాంటి అరుదైన సంఘటన ఆదివారం తాడిపత్రి రూరల్ పరిధి .లోని ఇగుడూరు గంగమ్మ దేవాలయ ఆవరణ సమీపంలో చోటు చేసుకోవడం విశేషం. 1986-90 మధ్య కాలంలో యాడికి, 2003- 2008 మధ్యన పెద్ద వడుగూరు, 2009-2015 మధ్య కాలంలో పామిడి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరణమ పొందిన అధికారి బసవరాజుకు అటువంటి అరుదైన ఆత్మీయ సత్కారం లభించింది. యాడికి, పెద్దవడుగూరు, పామిడి మండ లాల పరిధిలోని పూర్వ విద్యార్థుల అందరూ కలసి బసవ రాజుతో పాటు ఆయన సతీమణి సీహెచ్‌వో వెంకట లక్ష్మిని కూడా ఘనంగా సత్కరించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించడ ంలోనూ, కష్టాలు, కన్నీటి లోనూ బసవరాజు వెన్నుతట్టి ప్రోత్స హించి, దిశా నిర్దేశం చేయడం వల్లనే ప్రస్తుతం తాము సమాజంలో గౌరవంగా బతకగలుగుతున్నామని పూర్వ విద్యార్థులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన తమకు పంచిన ఆదరణ, భరోసాతోనే స్ఫూర్తిని పొంది ఉన్నత చదువులు చదవగలిగామని, ఉపాధ్యాయులుగా, ఉద్యోగు లుగా, సమాజ ంలో గౌరవప్రదమైన స్థానంలో నూ స్థిరపడగలిగామని, పేదరికంతో ఇబ్బందులు పడే ఏ విద్యార్థికైనా ఆయన వసతి గృహంలో చోటు కల్పించి వారి భవిష్యత్తును తీర్చిది ద్దారని పూర్వ విద్యార్థులు ఆయనను ప్రశంసిం చారు. ఎక్కడా లేని విధంగా సంక్షేమ వసతి గృహ అధికారిని ఈ స్థాయిలో సత్కరించుకోవడమనే అవకాశం మాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా మని వారు పేర్కొన్నారు. పదవీ విరమణ పొం దిన తర్వాత కూడా విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యా ర్థులకు నగదు ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్స హించడమే గాక తల్లిదండ్రులు లేని ఓ నిరుపే ద బాలిక ను ఉన్నత చదువులు చదివించి రూ. 8 లక్షలకు పైగా వార్షిక వేతనం పొందేలా ఆమె భవితను తీర్చిదిద్దిన బసవరాజు ఎంతో అభినం దనీయులని విశ్రాంత సాం ఘీక సంక్షేమ అధికారి పక్కీరయ్య అన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల కిం దటి విద్యార్థులు బసవరాజు పట్ల కనబ రుస్తున్న ఆదరాభి మానాలు చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, ఇలా ంటి అరుదైన సత్కారానికి నోచుకున్న బసవరాజు అభినందనీయుడని సాంఘీక సంక్షేమ శాఖ డీడీ వీర ఓబులు అన్నారు. తన సంరక్షణలో చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిన నాటి విద్యార్థులతో ఓ బృంద చిత్రం తీయించుకొని, పసందైన విందులో పాల్గొన్న బసవరాజు చెమర్చికన కళ్లతో వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారులు నాగరాజు, గురుప్ర సాద్, పూర్వ విద్యా ర్థులు ప్రస్తుత కండక్టర్లు కంబగిరి స్వామి, పెద్దన్న, ఆర్ఎంపీ ఓబు లేసు, ఆల్ట్రాటెక్ ఉద్యోగి గంగశేఖర్, ప్రస్తుత ఉపాధ్యాయులు చంద్రశే ఖర్, రంగస్వామి నాయక్, విశ్రాంత సైనికుడు సీవీ నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసిం హులు, సూరి, తదితరులు పాల్గొన్నారు.



భవితనిచ్చి బతుకునేర్పిన బసవరాజుకు అ'పూర్వ' సత్కారం



నాటి విద్యార్థులతో జ్ఞాపకాన్ని పదిలపరచుకున్న బసవరాజు దంపతులు

## వేలాది మందికి వెలుగులు పంచిన మీ సేవలు అభినందనీయం

**:పదవీ విరమణ పొందిన నేత్రవైద్యాధికారి జీఎంఎస్ రాజుకు ఘన సత్కారం**

యాడికి(తాడిపత్రి), జులై 20, ప్రభాతవార్తః తాడిపత్రి డివిజన్‌లోని తాడిపత్రి,యాడికి,పెద్దపప్పూరు మండలాల పరిధిలోని వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి గాదిరాజు మధు సూదన రాజు సేవలు అభినందనీయమని పలువురు ఆహుతులు పేర్కొన్నారు. స్థానిక కోనరోడ్డు లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆయనకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓర్పుకు మారుపేరుగా అందరి మన్ననలు పొందిన మధుసూదన్ రాజు విద్యార్థులు, వృద్ధులతో పాటు నేత్ర సంబంధ సమస్యలున్న ప్రతి ఒక్కరికి తనదైన నైపుణ్యంతో వెలుగులు నింపారని పలువురు కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన తాను రాయలసీమ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా భావిస్తానని, ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం తన అదృష్టమని మధుసూదన రాజు తెలిపారు. లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, యాడికి పట్టణ పెద్దలు ఆయన సేవలను గౌరవిస్తూ ఆయనతో పాటు ఆయన సతీమణి సునీతను ఘనంగా సత్కరించారు. ఆయనను అభినం దించి వీడ్కోలు పలికిన వారిలో వైద్యాధికారులు పరమేశ్వర్, ప్రవీణ్, శ్రీనివా సులు, నారాయణ, రామప్రసాద్ గౌడ్, ఉపాధ్యాయులు సర్వేశ్వరరెడ్డి, నబి రసూల్, సీపీఐ సీనియర్ నాయకులు నీలూరి లక్ష్మయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, రవిప్రసాద్ శెట్టి తదితరులు ఉన్నారు.



సత్కారం అందుకుంటున్న గాదిరాజు మధుసూదన రాజు

## లేపాక్షిలో దీపిక వేణురెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- మిథున్ రెడ్డి అరెస్టు దుర్మార్గం కూటమి ప్రభుత్వంపై ఫైర్**

హిందూపురం జులై 20 ప్రభాతవార్త

వైయస్ఆర్సీపీ పై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఎలాంటి సంబంధం లేని వైయస్సార్సీపి రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని దుర్మార్గంగా అరెస్టు చేసి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి మండల కేంద్రంలో ఆదివారం పార్టీ ఇన్చార్జి దీపిక ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజాప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిరసనకు దిగారు. నల్ల బ్యాడ్జీలు కట్టుకొని ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద రెడ్ బుక్ రాజ్యాంగం అని విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వేణు రెడ్డి మాట్లాడుతూ ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకున్నా తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేశారని తీవ్రంగా విమర్శించారు. దురుద్దేశంతో చేసిన అరెస్టు కావున కోర్టులో నిలబడదని, కడిగిన ముత్యంలో బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, రాష్ట్ర కురువ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సీనియర్ కౌన్సిలర్ శివకుమార్, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు మతిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల కన్వీనర్ నిస్సార్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, శ్రీరామ్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



లేపాక్షి లో భారీ ర్యాలీ దృశ్యం



అంబేద్కర్ విగ్రహం వద్ద.

## చదువుతో పాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది

**- జిల్లాస్థాయిలో బ్యాడ్మింటన్ విజేతలకు ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందనలు - జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

చదువుతో పాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని నాయక్‌నగర్‌లో వున్న స్మాస్ అకాడమీలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్ 2025లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మె ల్యే దగ్గుపాటి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పోటీల నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి నుండే క్రీడలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినంది ంచారు. వీరంతా రాష్ట్రస్థాయిలో బాగా రాణించి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. క్రీడల్లో రాణిస్తే చదువులో కూడా వారు రాణిం చే అవకాశం వుంటుంద న్నారు. పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా వుంచి క్రీడల వైపు మొగ్గు చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.బుగ్గయ్య చౌదరి, జనరల్ సెక్రటరీ జయ్‌కుమార్, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకుడు సాకే జయప్ప, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి

## సంక్షేమం అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం

**- త్వరితిగతిన నాణ్యతగా పనులు పూర్తి చేయండి.**

రొద్దం. జులై 20 ప్రభాతవార్త.

మండల పరిధిలోని ఎనిమిది కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దందేపల్లి క్రాస్ నుండి న చెరువు కట్ట కింద కోటి 14 లక్షలు రూపాయలు నిధులతో పూర్తిచేసిన బిటి రోడ్డు నెల్లూరు కల్వకుంట గ్రామాల మధ్య పెన్నా నదిపై నాలుగు కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో కాజ్ వే పనులు పెద్ద గువ్వలపల్లి గ్రామం నుండి కల్లుకుంట మలుపు వద్దకు 75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు అంతేకాకుండా టిఆర్ కొట్టాల గ్రామం లో కోటి 30 లక్షల రూపాయల నిధులతో జరుగుతున్న పనులను స్థానిక నాయకులు అధికారులతో కలిసి మంత్రి సవిత పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా గుత్తేదారులను త్వరితగతిన నాణ్యమైన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఇచ్చిన వాగ్దానాన్ని ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం. ప్రజలు రైతులు యువకులు వృద్ధులు ప్రతి ఒక్కరూ ఈ రోజున ఎక్కడికి వెళ్ళినా సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్లు నిర్మించాము త్వరలో మరిన్ని గోకులాలో నిర్మిస్తామని ఎం జె పి స్కూల్ నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి వేగంగా పనులు చేపడుతున్నామని పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ని పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి కడుపు నింపుతున్నామని రైతులకు ఏ ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్తు ఇవ్వాలని ఉద్దేశంతోనే దొడగట్ట గ్రామంలో సబ్స్టేషన్ నిర్మాణం పూర్తి చేసామని త్వరలోనే ప్రారంభిస్తామని రాబోవు రోజుల్లో మరింత ఉత్సాహంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేసింది ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అధికారులు పోలీస్ సిబ్బంది పార్టీ కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సవిత.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జూలై 20 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి వుందని, ఈ మేరకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని చేపడుతోందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మేరకు మండలంలోని కొత్తపేట గ్రామంలో ఆయన ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లను పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అదేవిధంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు అన్నింటిని అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. అదేవిధంగా పెన్షన్ల పెంపు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ మరియు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలి యచేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జయరాం కర పత్రాలు అంద చేస్తున్న దృశ్యం

## రాజకీయ కక్ష సాధింపులో భాగమే ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు

**- పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీను ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం - రాజకీయ దురుద్దేశంతోనే అక్రమ కేసులు, విచారణలు, అరెస్టుల పర్వం - లిక్కర్ స్కాంను సృష్టించి కేసులు పెట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారు - రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, జూలై 20 ప్రభాతవార్త

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే పార్లమెంటు సభ్యుడు మిథున్‌రెడ్డిను కూటమి ప్రభుత్వం అరెస్టు చేయించిందని రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వాపోయారు. హైదరాబాద్ నుండి ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్ష పూరిత రాజకీయాలు చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడుతోం దన్నారు. వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ప్రజాసేవకే అంకితమైన మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దురా మ్మార్గపు చర్యని అన్నారు. ఈ అక్రమ కేసు నుండి మిథున్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటపడతార న్నారు. ఇలాంటి తప్పుడు కేసులకు భయపడేది లేదని కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని కక్ష పూరిత రాజకీ యాలు ఎల్లకాలం సాగవన్నారు. అలివికాని హామీలను గుప్పించి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం వాటిని నెరవేర్చలేకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విమర్శించారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు మద్యం విక్రయాల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆ కేసుల్లో ఏ2గా ఉండి బెయిల్‌పై బయటకు వచ్చి దాన్ని కప్పిపుచ్చుకోవడానికి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో మద్యం విక్రయాల్లో అవినీతి చేశారంటూ లేని స్కామ్ సృష్టించి అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నారన్నారు. ఎక్కడా ఆధారాలు లేకపోయినా కేవ లం స్టేట్‌మెంట్లు ఇప్పిస్తూ వాటి ఆధా రంగా కేసులు నమోదు చేస్తూ అరెస్టు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికే పార్టీలో కీలకమైన వ్యక్తు లు, నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తు న్నారని ఈక్రమం లోనే మిథున్‌రెడ్డి అరెస్టు జరిగిందని ఇది కచ్చితంగా కక్షపూరిత రాజకీ యమేనన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మద్యం పాలసీను పారదర్శకంగా అమలు చేయడం జరిగిందని ఎక్కడా అవినీతి అక్రమాలు జరుగలేదన్నారు. దశలవారి మద్య నిషేదం అమలులో భాగంగా మద్యం దుకాణాలను తగ్గించడమే కాకుండా పర్మిట్ రూమ్‌లను, బెల్టు షాపులను పూర్తిగా రద్దు చేసి మద్యం విక్రయ వేళలను సైతం తగ్గించడం జరిగిందన్నారు. అయినా మద్యం విక్రయాల్లో స్కామ్ జరిగిందంటూ అభూత కల్పనలు, విషపూరిత ప్రచారాలతో వైఎస్సార్‌సీపీ నాయకులపై వేధింపులకు దిగుతున్నారన్నారు. నాడు సంక్షేమం, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సరికొత్త చరిత్రను సృష్టించిందన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాణ పోరాటం కొనసాగిసోం దన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ వెంటే ఉన్నారని సరైన సమయంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

## మిథున్‌రెడ్డి అరెస్ట్‌తో వారి ఆత్మలు శాంతిస్తాయి - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టుతో గత ఐదేళ్లలో కల్తీ మద్యం తాగి చనిపోయిన వారి ఆత్మలు శాంతిస్తాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 18వ డివిజన్ గుల్జారుపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి సంతకంతోనే ఐదు కీలక హామీలు నెరవేర్చారన్నారు. గతంలో అబద్దాలు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేసి పెట్టి పోయారన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి గాడిలో పడుతోందన్నారు. మరోవైపు మిథున్‌రెడ్డి అరెస్టుపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. గత ఐదేళ్లలో నాసిరకం మద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడానికి వైసిపి నాయకులు కారణమయ్యా రన్నారు. అందుకే ఈరోజు వారు ఒక్కొక్కరుగా అరెస్ట్ అవుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ నాయకులు ముస్తాక్, ఖలందర్, హసీనా, సికిందర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నూర్ మహమ్మద్, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలు గుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగుయువత జి ల్లా ఉపాధ్యక్షుడు తొండపు నాటి రమేష్, టిఎన్‌టియుసి రా ష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహ న్‌కుమార్, కార్పోరేటర్లు జన బలం బాబా, బాలాంజనే యు లు, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణి రవి, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు చేపల హరి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్‌బాష, ఎస్‌సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నాయకులు పొట్ల రవి, దాడి మల్లికార్జున, దాడి శ్రీనివాస్‌చౌదరి, మల్లెల దుర్గేష్, దాడి రమేష్, నరేంద్రచౌదరి, ఈడిగ నాగభూషణ, వడ్డే భవాని, రమాదేవి, కరణం ప్రతాప్, అంజి, శ్రీనివాస్‌గౌడ్, డిష్ ప్రకాష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## ముస్సోరీలో శిక్షణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**- ఈ నెల 21 నుండి ఆగస్టు 16వ వరకు శిక్షణలో ఉండనున్న జిల్లా కలెక్టర్ - ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్‌గా శివ్‌నారాయణ్‌శర్మ**

అనంతపురం, కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శిక్షణ నిమిత్తం ముస్సోరీకి వెళ్లారు. ముస్సోరీలోని లాల్ బహ దూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో ఐఎఎస్ అధికారుల కోసం నిర్వహించే మిడ్‌కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ యొక్క 23వ రౌండ్ ఫేజ్ శిక్షణలో జిల్లా కలెక్టర్ పాల్గొననున్నారు. ఈనెల 21 నుండి ఆగస్టు 16వ తేదీ వరకు శిక్షణలో వుండనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేశారు. అప్పటి వరకు ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్‌గా శివ్‌నారాయణ్‌శర్మ వ్యవహరిస్తారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు - అనంతపురం త్రీటౌన్ సిఐ శాంతిలాల్

అనంతపురం కలెక్టరేట్, జూలై 20 ప్రభాతవార్త

బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని అనంతపురం త్రీటౌన్ సిఐ శాంతిలాల్ తెలిపారు. ఆదివారం స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే బ్లూకోల్ట్స్ విధుల్లో వున్న కానిస్టేబుల్ గంగరాజు, హోంగార్డ్ రామాంజినేయులు ఆ ప్రదేశానికి వెళ్లారు. బుక్కరాయసముద్రం మండలం ఎల్‌బినగర్‌కు చెందిన షేక్‌షఫీ, షేక్ టిప్పుసుల్తాన్‌లు బహిరంగంగా మద్యం సేవిస్తుండటాన్ని పోలీసులు గమనించారన్నారు. చట్ట వ్యతిరేకమని ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని పోలీసులు సూచించారు.

## ఆలూరు సాంబశివారెడ్డిని కలిసిన వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి నిట్టూరు రఘునాథరెడ్డి



ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న నిట్టూరు రఘునాథరెడ్డి



ఆలూరు సాంబశివారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, జులై 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు అనంతపురం పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన నిట్టూరు రఘునాథరెడ్డి ఆదివారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో వైఎస్ఆర్‌సిపిలో ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, రాష్ట్రప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్ సిపి బలోపేతానికి తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొ న్నారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మ ఆట్లాడుతూ.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.